నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

సోమవారం 16 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 16, 2023 | SURYAPET | పేజీలు : 12 PAGES


# ప్రతి ఇంటా కేసీఆర్ ధీమా

## అన్ని వర్గాలు మెచ్చేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో



- బీపీఎల్ కుటుంబాలకు రూ.5లక్షల కేసీఆర్ బీమా
- రైతుబంధు దశలవారీగా రూ.16వేలకు పెంపు
- ఆసరా పింఛన్లు రూ.5,016కు, దివ్యాంగులకు రూ.6,016కు పెంపు
- అర్హులైన మహిళలకు రూ.400కే వంటగ్యాస్ సిలిండర్
- అగ్రవర్ణ పేదలకు సైతం గురుకుల విద్య
- రూ.15లక్షలకు ఆరోగ్యశ్రీ గరిష్ఠ పరిమితి
- సీపీఎస్ ఉద్యోగులకు తీపి కబురు
- అసైన్డ్ భూమి పట్టాలు, అనాథ పిల్లలపైనా ప్రత్యేక పాలసీ
- జిల్లా వ్యాప్తంగా సంబురాల్లో సబ్బండ వర్గాలు
- పలుచోట్ల సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు
- పటాకులు కాల్చి పండుగ చేసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు

III లో..

### సంక్షేమ పథం.. సకల జనహితం













సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మ్యానిఫెస్టో అంశాలు వెలువడిన వెంటనే ఆదివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతోపాటు సామాన్య ప్రజలు సైతం సంబురాలు జరుపుకొన్నారు. మ్యానిఫెస్టోను స్వాగతిస్తూ పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు చేశారు. కేసీఆర్ బీమా– ప్రతి ఇంటా ధీమా పేరుతో బీపీఎల్ కుటుంబాలకు రూ.5లక్షల బీమా, రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్, అర్హులైన మహిళలందరికీ రూ.3వేల భృతి పథకాలపై ప్రశంసల వర్షం కురుస్తున్నది. దాంతోపాటు ఆసరా పెన్షన్లను దశలవారీగా రూ.5,016కు, దివ్యాంగులకు రూ.6,016కు పెంచడం పట్ల లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తమవుతున్నది. ఇక రైతుబంధు పథకం ద్వారా ఏడాదిలో ఎకరానికి గరిష్ఠ సాయం రూ.16,000లకు పెంచడం పట్ల రైతన్నల్లో హర్షం వ్యక్తమవుతున్నది. మరోసారి రైతు బంధు పెంపుతో రైతు బాంధవుడిగా కేసీఆర్‌ను కీర్తిస్తున్నారు. ఇక తెల్లరేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టనున్నట్లు ప్రకటించారు. పేదలకు ఇండ్ల స్థలాలు, అసైన్డ్ ల్యాండ్స్‌తో పాటు అనాథ పిల్లల కోసం ప్రత్యేక పాలసీ తీసుకొస్తామని మ్యానిఫెస్టోలో వెల్లడించారు. వీటితోపాటు ఇప్పటికే కొనసాగుతున్న దళితబంధు, బీసీలకు రూ.లక్ష సాయం, గృహలక్ష్మితో పాటు మిగతా అన్ని పథకాలను విజయవంతంగా కొనసాగించనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. తాజాగా మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రజలకు కోట్లాది రూపాయల లబ్ధి చేకూరనున్నది.

*– సూర్యాపేట, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ)*



సూర్యాపేటలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ ఫారాలు



*ప్రగతి భవన్‌లో ఆదివారం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి బీఆర్ఎస్ బీ ఫారాలు అందుకుంటున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, నోముల భగత్*

# నేడు భువనగిరికి సీఎం కేసీఆర్



భువనగిరిలో ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు

- పట్టణంలో ప్రజా ఆశీర్వాద సభకు హాజరు
- ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో ఏర్పాట్లు పూర్తి
- 60వేల మంది తరలివస్తారని అంచనా
- స్వచ్ఛందంగా వచ్చేందుకు జనం సన్నద్ధం
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పైళ్ల, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల

2లో..

బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం భువనగిరికి రానున్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. మధ్యాహ్నం 2గంటలకు జరిగే సభకు నియోజకవర్గం నుంచి 60 వేల మంది జనం హాజరయ్యేలా ఏర్పాట్లు చేశారు. వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమవగా, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. బైక్, కారు ర్యాలీలు నిర్వహించనున్నారు. సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి పరిశీలించారు. సభకు వచ్చే జనానికి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేలా చూస్తున్నారు. సీఎం కేసీఆర్ రాక కోసం హెలిప్యాడ్‌ను కూడా సిద్ధం చేశారు. ఎన్నికల నేపథ్యంలో కేసీఆర్ ప్రసంగం కోసం అన్ని వర్గాల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సభతో పార్టీలో మరింత జోష్ నిండనున్నదని బీఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. *– భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 15*

## ఆరు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

- మిగతా స్థానాలపై కుదరని సయోధ్య

నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్15(నమస్తే తెలంగాణ) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఐదు అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. నల్లగొండకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, హుజూర్‌నగర్‌కు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడకు పద్మావతి, నకిరేకల్‌కు వేముల వీరేశం, నాగార్జునసాగర్‌కు కుందూరు జయవీర్‌రెడ్డి, ఆలేరుకు బీర్ల ఐలయ్యలను ఖరారు చేస్తూ తొలి జాబితా విడుదల చేసింది. మిగతా ఆరు స్థానాల్లో అభ్యర్థులపై ఇంకా సయోధ్య కుదరనట్లు తెలిసింది. సూర్యాపేటలో రాంరెడ్డి

మిగతా 3లో...